**Bible Stories for Children to Read and Color**

# బైబిల్ కధలు- చదవండి - రంగులు వేయండి

## 18- మంచి సమరయుడు

(The Good Samaritan)



సమర్పించినవారు



# *18- మంచి సమరయుడు* (The Good Samaritan)

*లూకా 10:30-37*

"నాపొరుగువాడు ఎవరు?" అని ప్రజలు అడిగినదానికి సమాధానముగా యేసు ఈ కథను చెప్పెను.

యెరికో నుండి యెరూషలేము పోవు మార్గము, ప్రయాణము చేయుటకు అత్యంత ప్రమాదకరమైనది. ఆమార్గములోని పొదలలో దోపిడి దొంగలు దాగి ఉంటారు. ఒక మనుష్యుడు ఆ మార్గములో ప్రయాణము చేయుచు దొంగల చేతచిక్కెను. వారు ఆ మనుష్యుని బట్టలు దోచుకొని, అతనిని కొట్టి కొన ప్రాణముతో విడిచిపోయిరి. యేరూషలేము దేవాలయమునుండి వస్తున్న కొందరు మార్గము ప్రక్కన పడియున్న ఈ మనుష్యుని కనుగొనిరి. కాని దొంగలు ఆ చుట్టుప్రక్కల ఉన్నారనే భయముతో వారు త్వరత్వరగా అక్కడి నుండి వెడలిపోయిరి. చివరకు, ఒక సమరయుడు ఆ మార్గమున వచ్చెను. అతడు ఆగి, ఆమనుష్యుని గాయములకు కట్లుకట్టెను. తరువాత అతడు ఆ మనుష్యుని తన వాహనముమీద ఎక్కించుకొని ఒక పూటకూళ్ళ వాని ఇంటికి చేర్చి అతనిని పరామర్శించెను. తదుపరి దినము ఆ సమరయుడు తాను వెళ్ళుచూ ఆ పూటకూళ్ళ యజమానికి కొంత పైకమును ఇచ్చి తాను మరల తిరిగి వచ్చువరకు ఆ మనుష్యుని జాగ్రత్తగా కాపాడమని చెప్పెను.

నా పొరుగువాడు ఎవడు అను ప్రశ్నకు ఇప్పుడు మనకు సమాధానము తెలుసుకున్నాము. మన సహాయము కాలసిన ప్రతిఒక్కరు మనకు పొరుగువాడె!

ప్రార్థన

ప్రభువా! యేసు నాస్నేహితుడైనట్లుగా నేను కూడా ఇతరులకు మంచి స్నేహితునిగా ఉండుటకు సహాయము దయచేయుము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

ఎఫెసీ 4:32

"ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణా హృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరి నొకరు క్షమించుడి. "

# తోడేలు



మనము తోడేలును గూర్చి ఆలోచించినప్పుడు అది ఎంతో ప్రమాదకరమైన మరియు భయంకరమైన జంతువని ఎరుగుదుము. కాని అది వేటాడుటలో ఎంతో సామర్థ్యము కలిగినది. కాని అవి తమ తోటి తోడేళ్ళకు సహకరించుటలోను మరియు తమ పిల్లలను పెంచుటలో ఎంతో నమ్మకమైనదని మీకు తెలియునా?

మంచి సమరయుడుకూడా ఈ తోడేలువలే గాయపడిన తన తోటి ప్రయాణీకుని విషయములో ఎంతో సహాయకారిగా ఉన్నాడు.





## కీర్తనలు 41:1-3

1 పేద ప్రజలకు సహాయం చేసే మనిషి అనేక ఆశీర్వా
దాలు పొందుతాడు. కష్టాలు వచ్చినప్పుడు
యెహోవా ఆ మనిషిని రక్షిస్తాడు.
2 ఆ మనిషిని యెహోవా కాపాడి అతని ప్రాణాన్ని
రక్షిస్తాడు. ఆ మనిషికి ఈ దేశంలోఅనేక ఆశీర్వా
దాలు ఉంటాయి. దేవుడు అతని శత్రువుల
మూలంగా అతన్ని నాశనం కానివ్వడు.
3 ఆమనిషి రోగిగా పడకలో ఉన్నప్పుడు యెహోవా
అతనికి బలాన్ని ఇస్తాడు. ఆ మనిషి రోగిగా పడకలో
ఉండవచ్చు, కానీ యెహోవా అతనిని బాగు
చేస్తాడు.



Translated by CLCI Bible College - Nidubrolu